News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :25 | ఖమ్మం | శనివారం, మార్చి 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



- హెూలీ సంబరాలు: యూత్ డీజే సౌండ్స్.. రైన్ డ్యాన్స్.. రంగులతో రెచ్చిపోతున్న కుర్రకారు
- డాన్స్ చేస్తూ ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకుంటున్న మల్లా రెడ్డి
- బోయిన్పల్లిలో తన నివాసంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హెూలీ సంబరాలు జరుపుకున్నారు
- డప్పు కొడుతూ, చిన్నపిల్లలను ఉత్సాపరుస్తూ, డాన్సులు వేస్తూ తన సతీమణికి రంగులు పూసి హెూలీ వేడుకల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు
- తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మల్లారెడ్డి కోరారు

హైదరాబాద్ లో హెూలీ వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో జనాలు .. యూత్ హెూలీ ఆడి చిందేస్తున్నారు. రంగు జల్లుకుంటూ కేరింతలు కొడుతున్నారు. చిన్నా.. పెద్ద.. ఆడ.. మగ .. తేడా లేకుండా సంబరాల్లో మునిగి తేలిన్నారు. ప్రతి గల్లీలో కుర్రకారు డీజే సాంగ్స్.. రెయిన్ డ్యాన్స్‌లతో ఉర్రూతలూగిస్తారు.

# హోలీ కేళీ



## రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటిన సంబురాలు

- ప్రజలకు విషెస్ తెలిపిన సీఎం రేవంత్
- వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి బండి, ప్రజాప్రతినిధులు
- హైదరాబాద్లో పోటాపోటీగా ఈవెంట్స్
- రెయిన్ డ్యాన్స్, టమాట & బెలూన్ ఫైట్స్తో యువత సందడి
- కుర్రకారును ఉర్రూతలూగించిన సినీ సెలబ్రిటీలు
- రంగులు పూసుకుంటూ ఆనందోత్సవాల్లో మునిగిన చిన్నాపెద్ద





వివరాలు 2లో..





53 కేజీల బంగారం తుప్పు పట్టేస్తుంది..

## మా నగలు మాకిచ్చేయండి



- బంగారు నగలు తుప్పు పట్టిపోతాయన్న గాలి జనార్దన్ రెడ్డి... పిటిషన్ కొట్టేసిన తెలంగాణ హైకోర్టు
- ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డిపై విచారణ
- గాలి ఇంటి నుంచి 53 కిలోల బంగారు నగలు స్వాధీనం
- కేసు విచారణ పూర్తయ్యాకే అవి ఎవరికి చెందుతాయన్నది నిర్ణయిస్తామన్న హైకోర్టు

కర్నాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఓఎంసీ కేసులో తన ఇంట్లో ఉన్న 53 కిలోల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారని, ఆ నగలు తుప్పుపట్టిపోతా యని వివరాలు 2లో.. గాలి జనార్ధన్ రెడ్డి

## లీజుకు ఇచ్చిన ఫాంహౌస్‌తో నాకేం సంబంధం పోలీసుల విచారణలో ఎమ్మెల్సీ పోచంపల్లి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీని నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించిన పోలీసులు
- ఎమ్మెల్సీ పోచంపల్లి ఫామ్ హౌస్ లో కోడిపందేలు
- 61 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- విచారణకు హాజరైన పోచంపల్లి



వివరాలు 2లో..

## నామినేటెడ్ పదవుల్లో ఆశావహులకు అవకాశం

- 60 వేల అభ్యర్థనలు వచ్చాయి.. నిశితంగా పరిశీలిస్తున్నాం
- మున్ముందు ఖాళీ అయ్యే స్థానాల్లో భర్తీ చేస్తాం
- త్వరలో 21 ప్రధాన ఆలయాలకు ఛైర్మన్ల నియామకం
- ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు వద్దు
- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ



తొలి విడతలో పదవులు రాలేదని ఎవరూ ఏమీ అనుకోవద్దని.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలిన వారికీ ఆ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు. వైకాపాకు ఓటు వేసిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వొద్దని వివరాలు 2లో..

## జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు




- జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- హాజరైన నాగబాబు
- జగన్ పై విమర్శలు
- ఇటీవల జగన్ వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని వెల్లడి

వివరాలు 2లో..

## జగన్ నా ఆస్తులు కాజేశారు..

- ఆయన చేసిన అన్యాయాలన్నీ త్వరలో చెబుతా
- గత ప్రభుత్వంలో రూ.కోట్లు సంపాదించిన వారిని లోపలేయాలి
- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..

'పిఠాపురం అమ్మవారి సాక్షిగా అన్నీ నిజాలే చెబుతా. జగన్ నా ఆస్తులనూ కాజేశారు. నాకు జరిగిన అన్యాయం ఒక్కరోజు చెబితే సరిపోదు. జగన్ చేసిన అన్యాయాలన్నీ త్వరలోనే చెబుతా' అని మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. 'మా నాన్న ఇచ్చిన ఆస్తిలో సగంపైనే అమ్ముకున్నాను..



చిరంజీవికి అరుదైన గౌరవం..

## యూకే పార్లమెంట్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు





మెగాస్టార్ చిరంజీవి నట ప్రస్థానంలో మరో అరుదైన గౌరవం దక్కింది. తెలుగు సినీ రంగంలో సుమారు 40 ఏళ్లకు పైగా ఆయన అందిస్తున్న విశేష సేవలను యూకే పార్లమెంట్ గుర్తించింది. ఈ సందర్భంగా యూకే పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ వేదికగా మెగాస్టార్ చిరంజీవిని వివరాలు 2లో..

మార్చిలోనే మండుతోంది...

## 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు

- సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతుందని వెల్లడి
- రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని వెల్లడి
- హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతోందన్న వాతావరణ కేంద్రం

వివరాలు 2లో..



# హోలీ కేళీ

- మొదటి పేజి తరువాయి

నగరవాసులు రంగులతో చిందేస్తున్నారు. హ్యాపీ హ్యాపీగా హోలీ సంబరాలు జరుపుకుంటున్నారు. హైదరాబాద్ వీధులు రంగులమయంగా మారాయి. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. డ్యాన్స్‌లు చేస్తూ.. కేరింతలు కొడుతూ హోలీ వేడుకలు చేసుకుంటున్నారు.

అయితే హోలీ పండుగ.. ముస్లింలు అతి పవిత్రంగా రంజాన్ మాసంలో శుక్రవారం కావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. హోలీని శాంతియుతంగా జరుపుకోవాలని విద్యార్థులకు పోలీసులు సూచించారు. చైతన్యపురిలో చిన్నారులు రంగులు పూసుకుంటూ డ్యాన్స్‌లు.. డీజే సౌండ్స్ తో హోరెత్తించారు.మేడ్చల్ జిల్లా దమ్మాయి కీసరలో హోలీ పండుగ వేడుకల్లో కామదహనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ రోజు ( మార్చి 14) ఉదయం నుండి చిన్నారులు హోలీ కలర్లతో .. దోస్తులతో కలసి హోలీ వేడుకలు నిర్వహించుకుంటున్నారు.

### కంటోన్మెంట్ లో మాజీ మంత్రి మల్లారెడ్డి..

బోయినపల్లిలోమాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే.. మల్లారెడ్డి.. ఆయన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. .. డప్పు కొడుతూ, చిన్నపిల్లలతో కలిసి మాజీమంత్రి.. ఎమ్మెల్యే మల్లారెడ్డి డాన్సులు వేస్తూ తన సతీమణికి రంగులు పూసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు... తెలంగాణ ప్రజలు సుఖశాంతాలతో ఉండాలని మల్లారెడ్డి కోరారు..

### కూకట్ పల్లి..మలేషియన్ టౌన్ షిప్‌లో..

గేటెడ్ కమ్యూనిటీల్లో హోలీ సంబరాల కోసం ఏర్పాట్లు ఆర్గనైజర్లు ఏర్పాట్లు చేశారు. కూకట్పల్లి లోని మలేషియన్ టౌన్ షిప్ లో ఘనంగా హోలీ సంబరాలు అంబనాన్ని తాకాయి. విద్యార్థులు.. ఎంప్లాయీస్? రంగులు పూసుకుంటూ.. డ్యాన్స్ లు చేస్తూ కేరింతలు కొడుతున్నారు. ఫన్ యాక్టివిటీస్ లో పాల్గొంటూ.. జనాలు సందడి చేస్తున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో యువత హోలీసంబరాల్లో పాల్గొంటూ డీజే సౌండ్స్.. డ్యాన్స్‌లతో రెచ్చిపోయారు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానికులతో కలిసి హోలీ ఆడారు. యువకులతో రంగులు చల్లుతూ పాటలకు స్టెప్పులు వేశారు. ప్రతి ఒక్కరు హోలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలని జీవితం రంగుల మయమయ్యే దారిని ఎంచుకోవాలని అన్నారు.

### వరంగల్‌లో....

హోలీ వేడుకలు జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వయోభేదం లేకుండా పిల్లలు, పెద్దలు, యువత రంగుల్లో మునిగితేలారు. మహిళలు సైతం హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతన సీపీ సన్‌ప్రీత్ సింగ్, పోలీసు అధికారులు బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏఎస్పీ మనన్‌భట్, అదనపు డీసీపీ సురేష్‌కుమార్, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, ఈవీ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రావిణ్య తన క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కమిషనరేట్‌కు వచ్చి సీపీతో కలిసి హోలీ ఆడారు.

### గాలి, నీరు, నిప్పుతో పరిహాసం వద్దు.. వారికి బండి సంజయ్ కీలక పిలుపు

ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ వ్యాప్తంగా హోలీ పండుగను వైభవోపేతంగా జరుపుకుటున్నారని అన్నారు. ఎల్లప్పుడు హిందూ సమాజం ఒకే తాటిపై ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా.. ఆపద వచ్చినా.. హిందు ధర్మానికి అవమానం కలిగినా.. అంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కులాలకు అతీతంగా అంతా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. పండుగ పూట గాలి, నీరు, నిప్పుతో పరిహాసం వద్దని.. స్నానాలు చేసేందుకు యువత చెరువులు, నదుల వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం (%ఐవశ్రీఖఅస్త్రుఖు క్ఫ్‌వ%)లో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు కష్టాల్లో ఉన్నారని, అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆరోపించారు. పాలకుల నిర్లక్ష్యం, అహంకార ధోరణి, అబద్ధాలతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదని బండి సంజయ్ ఫైర్ అయ్యారు.

### రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి హోలీ విషెస్

దేశ వ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. యువత ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ రంగుల పండుగ హోలీని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పండుగ జోరుగా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

"సప్తవర్ణ శోభితం.. సకల జనుల సంబురం.. ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు" అంటూ సీఎం ట్వీట్ చేశారు. అలాగే ఈ రంగుల పండుగను అందరూ వైభవోపేతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందాలు నింపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# నామినేటెడ్ పదవుల్లో ఆశావహులకు అవకాశం

- మొదటి పేజి తరువాయి

తాను చెప్పినట్టు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని, పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు.

సంక్షేమ పథకాలు వేరు... రాజకీయపరమైన సంబంధాలు వేరని, ఎట్టిపరిస్థితుల్లోనూ వైకాపా వారిని దరిచేరనివ్వవద్దని హెచ్చరించారు. మంత్రులు, తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలతో శుక్రవారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'ఇప్పటికే పదవులు తీసుకున్న వారి పనితీరును పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికల్లో వారు ప్రభావం చూపించాలి. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్లను నియమిస్తాం. నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిని నిశితంగా పరిశీలిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజామోదయోగ్యమైన పరిపాలన అందించాలి' అని చంద్రబాబు సూచించారు.

పేర్లు సిఫార్సు చేయకుండా ఆలస్యం చేస్తున్నారు..

నామినేటెడ్ పదవుల భర్తీకి పేర్లు సిఫార్సు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను వీలైనంత త్వరగా అందించాలని సూచించారు.

'ఇన్‌ఛార్జి మంత్రులు

తప్పనిసరిగా ఆయా జిల్లాల్లో పర్యటించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో జిల్లా సమన్వయకర్తలు, ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం ఇవ్వాలి. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలి. జిల్లాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవడంతో పాటు పార్టీ జిల్లా కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలి. ఎక్కడా గ్రూపు రాజకీయాలకు తావు ఇవ్వకూడదు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### ఆయా వేదికల్లో సమస్యల్ని లేవనెత్తండి

ఎమ్మెల్యేలు అసెంబ్లీలో, ఎంపీలు లోక్‌సభలో వారివారి నియోజకవర్గాల్లో ఉన్న

సమస్యల్ని లేవనెత్తి, పరిష్కారంపై దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. 'సౌర విద్యుత్తును ప్రోత్సహించడం మన విధానం. ప్రతి నియోజకవర్గంలో

10 వేల ఇళ్లపై రూఫ్‌టాప్ సౌర ఫలకాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. రెండు కిలోవాట్‌ల సామర్థ్యం ఉన్న సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకొనే బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.20 వేల రాయితీని అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపితే రూ.80 వేలు వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వివరించారు.

# జగన్ నా ఆస్తులు కాజేశారు..

- మొదటి పేజి తరువాయి

లెక్క చేయలేదు. సవాల్ చేస్తున్నా. అప్పటి ఎమ్మెల్యేలందరిపైనా విచారణ వేయండి. నామీదా వెయ్యండి. ఎవరు తప్పు చేశారో, రూ.కోట్లు సంపాదించారో తేలుతుంది. ఈ ఉక్రోషం, బాధ నాకు, నా కుటుంబానికి తెలుసు. నాకు రాజశేఖరరెడ్డి, ఎన్టీఆర్ అంటే ఇష్టం. రాజకీయ భిక్ష పెట్టిన రాజశేఖరరెడ్డికి విధేయతతో మంత్రి పదవి నాలుగేళ్ల కాలం ఉండగానే వదిలేసి జగన్ వెంట నడిచా. మంత్రి పదవి ఇచ్చి తీసేసినా బాధపడలేదు. ఆ పదవి డోంట్‌కేర్' అని బాలినేని అన్నారు.

### లోపల వేయించాల్సింది వాళ్లను కాదు..

'రఘురామకృష్ణరాజు ఏదో మాట్లాడితే ఆయన్ను లోపల పెట్టించి కాళ్లు, చేతులు విరగ్గొట్టించారే.. 17 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు భార్య గురించి మాట్లాడితే వారికి బాధ కలగదా' అని జగన్‌ను బాలినేని ప్రశ్నించారు. దీనిపై ఆ రోజే తాను అసెంబ్లీలో ఖండించానన్నారు. పవన్ కల్యాణ్ గురించి పోసానితో మాట్లాడించారని, పవన్ తలచుకుంటే లక్షల మంది జనసైనికులతో తుక్కుతుక్కుగా కొట్టించేవారన్నారు. కుటుంబం గురించి అలా మాట్లాడినందుకే తొమ్మిది నెలల తర్వాత అరెస్టు చేశారని, అదే తానైతే ప్రభుత్వం వచ్చిన మర్నాడే లాఠీతో రాలగొట్టించి లోపల వేయించేవాడినని బాలినేని వ్యాఖ్యానించారు.

తాను అయిదుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రి అయ్యానన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్.. తననెప్పుడూ విమర్శించలేదని, బాలినేనిలాంటి మంచివాడు ఉన్నాడని అన్నారని గుర్తుచేసుకున్నారు. ఆ రోజే జనసేనలో చేరకపోవడం తన దౌర్భాగ్యమని బాధపడ్డారు. 'ఈ ప్రభుత్వంలో చిన్నచిన్న కార్యకర్తలను లోపలేశారు. లోపల వేయాల్సింది వాళ్లను కాదు. రూ.కోట్లు సంపాదించినవారిని, స్కాములు చేసినవారిని. పవన్ కల్యాణ్ గురించి జగన్ మాట్లాడుతూ కౌన్సిలర్‌కు ఎక్కువ అన్నారు. అయ్యా జగన్ మీ నాన్న దయతో ముఖ్యమంత్రి అయ్యావు. మళ్లీ అవ్వు చూద్దాం' అని సవాల్ విసిరారు.

### పవన్‌తో సినిమా తీయాలన్నదే కోరిక

తాను పవన్‌ను కలిసినప్పుడు కొన్ని పత్రికలు, మీడియావారు..

బాలినేని కూటమిని విడగొడతాడని ప్రచారం చేశారని, తనవల్ల ఆయనకు చెడ్డపేరు రాకూడదని బాలినేని వ్యాఖ్యానించారు. పదవి ఆశించి జనసేనలో చేరలేదన్నారు. తన ధ్యేయం పవన్ ఇంకా ఎదగాలని, తన కోరిక ఆయనతో సినిమా తీయాలని అని వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్చించుకొని కష్టపడి పనిచేసిన జనసేన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చేలా చొరవ చూపాలని కోరారు. తన ప్రాణం ఉన్నంతవరకు పవన్ కల్యాణ్‌తోనే ఉంటానన్నారు.

## చిరంజీవికి అరుదైన గౌరవం.. యూకే పార్లమెంట్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

- మొదటి పేజి తరువాయి

సత్కరించనున్నారు. బుధవారం (2025 మార్చి 19న) ఈ అరుదైన గౌరవాన్ని చిరంజీవి అందుకోనున్నారు. అయితే, ఒక నటుడిగానే కాకుండా, సమాజంలో బాధ్యత గల వ్యక్తిగా ఈ అవార్డును చిరు సొంతం చేసుకోనున్నారు. ఈ క్రమంలో మెగా ఫ్యాన్స్?తో సినీ వర్గాలు చిరంజీవికి శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు పెడుతున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో లేబర్ ఎంపీ నవేందు మిశ్రా హోస్ట్‌గా వ్యవహరించనున్న ఈ కార్యక్రమంలో యూకే పార్లమెంట్‌కు చెందిన గౌరవ సభ్యులు అటెండ్ అవ్వనున్నారు.

## జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు

జయకేతనం సభలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయని అన్నారు. జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడని, మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్ కు నా సలహా అని పేర్కొన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో మొన్నటి ఎన్నికల్లో చూశామని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని నాగబాబు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు. "పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు... ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కల్యాణ్. పవన్ లా గొప్ప వ్యక్తి మాదిరిగా తయారవ్వాలి... లేకుంటే ఆయన అనుచరుడిగానైనా ఉండాలి. మరో రెండు మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు, ఇవాళ జనసేన పార్టీ ఆవిర్భావ సభా ముఖంగా పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. దేవుడు అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే వ్యక్తి పవన్ కల్యాణ్. నేను జనసైనికుడ్ని అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నా. పిఠాపురంలో ఘనవిజయం సాధించే విషయం పవన్ కల్యాణ్ కు ముందే తెలుసు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణం అని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ. పిఠాపురంలో విజయానికి పవన్, ప్రజలే కారణం" అని నాగబాబు పేర్కొన్నారు.

## మార్చిలోనే మండుతోంది... 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు

తెలంగాణలో ఉష్ణోగ్రతలు మార్చి నెలలోనే 40 డిగ్రీల పైకి చేరుకున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతున్నట్లు వెల్లడించింది.ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. శనివారం మరో ఏడు జిల్లాల్లోను 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఈ జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని తెలిపింది.

## లీజుకు ఇచ్చిన ఫాంహౌస్‌తో నాకేం సంబంధం పోలీసుల విచారణలో ఎమ్మెల్సీ పోచంపల్లి

:మొయినాబాద్ తొల్కట్ట గ్రామంలోని ఫామ్ హౌస్ లో కోడిపందేలు, కేసినో నిర్వహించిన వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు విచారించారు. సుమారు నాలుగున్నర గంటల పాటు ఆయనను ప్రశ్నించారు. శ్రీనివాస్ రెడ్డి విచారణకు న్యాయవాదితో పాటు, తన ఫామ్ హౌస్ ను లీజుకు తీసుకున్న వ్యక్తిని తీసుకువచ్చినప్పటికీ వారిని పోలీసులు లోపలకు అనుమతించలేదు. గత నెల 11న పోచంపల్లికి చెందిన ఫామ్ హౌస్ లో కోడిపందేలు, కేసినో నిర్వహిస్తున్నారనే సమాచారంలో పోలీసులు దాడి చేశారు. 61 మందిపై కేసు నమోదు చేశారు. ఇదే కేసులో ఈరోజు ఫామ్ హౌస్ యజమాని అయిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విచారణకు హాజరయ్యారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అంగీకరించకపోతే టీటీడీతో తేల్చుకుంటాం

:తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించకపోతే ప్రజాప్రతినిధులం అందరం తిరుమలకు వచ్చి టీటీడీతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనాలు కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టీటీడీ పాలక మండలి చేసిన ప్రకటనను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో తమ సిఫార్సు లేఖలపై వచ్చే భక్తులకు దర్శనాలు కల్పించాలని, లేదంటే టీటీడీతో తేల్చుకుంటామని ఆయన అన్నారు. ఈ విషయంపై తిరుమల తిరుపతి దేవస్థానం వెంటనే స్పందించాలని అన్నారు.ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని బీఆర్ నాయుడు నాయకత్వంలోని టీటీడీ బోర్డు ప్రకటించిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేలకు అనుమతి ఉండగా, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రాంత ఎమ్మెల్యేలకే పరిమితం కావడం బాధాకరమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల పట్ల వివక్ష ఉండవద్దని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైతే సిఫార్సు లేఖలను అంగీకరించారో, ఇప్పుడు అలాగే అంగీకరించాలని కోరారు. ఈ విషయంలో చంద్రబాబు జోక్యం చేసుకోవాలని కోరారు.

## కేజీల బంగారం తుప్పు పట్టేస్తుంది.. మా నగలు మాకిచ్చేయండి

- మొదటి పేజి తరువాయి

ఆందోళన వ్యక్తం చేశారు. ఆ 53 కిలోల నగలతో పాటు రూ.5 కోట్ల విలువైన బాండ్లను తనకు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణలో హైకోర్టులో గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది.మైనింగ్?లో అక్రమాలకు పాల్పడి 884 కోట్లకు పైగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని సీబీఐ కేసు నమోదు చేసిందని, ఆర్థిక నేరానికి పాల్పడి కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతుందని తెలంగాణ హైకోర్టు పిటిషనర్?కు తెలిపింది. అందువల్ల.. సీజ్ చేసిన బంగారాన్ని, ఇతర బాండ్లను అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమని పిటిషనర్లు అయిన గాలి జనార్ధన్ రెడ్డికి, ఆయన కుమార్తె బ్రాహ్మణికి, కుమారుడు కిరీటికి.. జస్టిస్ కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. కేసులో విచారణ పూర్తయ్యే వరకూ ఆ 53 కేజీల బంగారాన్ని, 5 కోట్ల విలువైన బాండ్లను పిటిషనర్‌కు

అప్పగించాలని ఆదేశాలు ఇవ్వలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ బంగారు నగలను సెప్టెంబర్ 5, 2011న గాలి జనార్ధన్ రెడ్డి నివాసంలో సీబీఐ సోదాలు జరిపి సీజ్ చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి చెందిన 885 కోట్ల రూపాయల ఆస్తులను, బ్రాహ్మణి కంపెనీ షేర్లతో సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే సీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# వేములపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా హెూలీ వేడుకలు



వేములపల్లి మండల వ్యాప్తంగ శుక్రవారం హెూలీ సందర్భంగ హెూలీ వేడుకలు ఘనంగ జరుపుకున్నారు. ఈ తరుణంలో వేములపల్లి మండల కేంద్రంలో యువకులు వివిధ రంగులు చల్లుకుంటూ ఉత్సహంగా పాల్గొన్నారు హెూలీలో పాల్గొన్న యువకులు మాట్లాడుతూ హెూలీ అనేది స్నేహపూర్వకంగా జరుపుకునేది అని ఈ సందర్భంగా ఏ వక్క కులాన్ని కానీ మతాన్ని కానీ కించపరచకుండా జరుపుకుంటే స్నేహతత్వ వాతావరణం నెలకొంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఈదుల సతీష్,వలంపట్ల బాబు, బొంగర్ల వినోద్,పాల్వాయి సతీష్,పుట్టల బిక్షం, పుట్టల వెంకటేష్,మచ్చ మహేష్ పాలొన్నారు

# తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

- ఉచిత బస్సు సర్వీసు వలన నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కు ప్రత్యామ్నాయం చూపించాలి.
- ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఉపాదిని చిన్నాభిన్నం చేసింది.
- తడికల శివకుమార్ ( జిల్లా ఇన్ చార్జ్).



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్ సౌకర్యం పథకం ఆటో డ్రైవర్ల ఉపాదిని దెబ్బతీసిందని,రాష్ట్ర వ్యాప్తంగా స్వయం ఉపాది పొందున్న లక్షలాది నిరుద్యోగులు ఒక్కసారి రోడ్డుపైకి వచ్చేశారని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. ఉచిత బస్ సౌకర్యం పథకం వల్ల తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ను నిర్వీర్యం చేయడమే కాకుండా ఎందరో నిరుద్యోగులు ఆటో నడుపుకుంటూ కుటుంబాలను పోశించుకునే స్వయం ఉపాధి అవకాశాలను పాడు చేసిందని అన్నారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ పర్యటణ లో భాగంగా పాల్వంచ వచ్చిన ఆయనకు పలువురు ఆటోడ్రైవర్లు చేసిన పిర్యాదు మేరకు ఈ వ్యాఖ్య లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలను శక్తి వంతం మార్చేందుకు రూపొంచాలి కాని ...సోమరులు గా ,బానిసలు మార్చేందుకు రూపొందించ కూడదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఎటువంటి ఉద్యోగ, ఉపాది లేకుండా ఉన్నారని వారికి ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరిట డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. ఆటో డ్రైవర్ల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాల్వంచ పట్టణ ఆటో డ్రైవర్లు బిఎస్పీ పార్టిలో చేశారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు కోళ్లపుడి ప్రవీణ్ , మామిళ్ల ప్రవీణ్ కుమార్ , రవి, ప్రసాద్, తదితర నాయకులు హాజరయ్యారు.

# వివాహిత మహిళ అదృశ్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన భద్రాచలం లో జరిగింది. భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీ కి చెందిన మనీష భర్త: రాజేష్, వయస్సు 23 సంరాలు,ఈ నెల 4 వ తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. కుటుంబీకులు ఎంత వెతికినా మనీష ఆచూకీ లభ్యం కాలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల భద్రాచలం పోలీసు స్టేషను 8712682160 నెంబరు కు తెలియచేయగలరు అని కోరారు.

# శ్రీ ముసలమ్మ తల్లి జాతరకు విచ్చేసి తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం.

ఆదివాసి సాంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** కరకగూడెం మండలం చొప్పాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ ముసలమ్మ తల్లి జాతరకు విచ్చేసి తల్లిని దర్శించుకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం గుడి కమిటీ సభ్యులు గుడికి సంబంధించి పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెగ గుడి గుడి అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామ ప్రజలకు కమిటీ మెంబర్లకు హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు ఓటర్ల జాబితా సమర్పించాలి.

- మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి.
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.
జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



- శాంతియుతంగా నిరసన చేపడుతున్న ఓయూ విద్యార్థులను అరెస్టు చేయించడం హేయమైన చర్య
- రేవంత్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తాం , ఎమ్మార్పీఎస్
- గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి.

**సి కె న్యూస్ మార్చి 14 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయుట ను వ్యతిరేకిస్తూ మండల అధ్యక్షులు, సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 6 వ రోజుకు చేరుకున్నాయి.
ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు
ప్రజాస్వామ్యబద్ధంగా మాదిగ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వ నియామకాలు ఫలితాలను నిలిపివేయాలని దీక్ష చేస్తున్న విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా ఉద్యోగ నియామకా ఫలితాలను నిలిపివేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాదిగలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ని కొరరు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ,గంగారపు సుమన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, గంగారపు ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల, నాయకులు గంగారపు ప్రభుదేవ్ మాదిగ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండువారి గూడెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ట.





- ధ్వజ స్థంభం ప్రతిష్ట.
- ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్ బాదావత్ రాంబాబు దంపతులు, మాజీ సర్పంచ్ పూనం వెంకట్రావు దంపతులు.

**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం పిచ్చుకలపాడు గ్రామ పంచాయతీ లోని గుండువారి గూడెం గ్రామ నివాసి అయిన పూణెం రాములమ్మ పూజారి చే నిర్మించబడ్డ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి గార్ల ఆలయ నిర్మాణంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ధ్వజ స్థంభం ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం పాల్గొన్న పిచ్చుకలపాడు సర్పంచ్ బాదావత్ రాంబాబు దంపతులు మరియు మాజీ సర్పంచ్ పూనం వెంకట్రావు దంపుతులచే ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం జరిగినది. ఆలయ నిర్మాణ గుట్టను వెంకటగిరి గుట్టగా పండితులు నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి వనవాసి ధర్మరక్ష సమితి రాజమండ్రి వారి విగ్రహ దాత మరియు పూణే వెంకట్రావు అన్నదాన కార్యక్రమం చేయించారు. ఈ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి వేద పండితులు గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**కరకగూడెం మండలం బుర్దరం గ్రామం లో హెూలీ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.
ఈ యొక్క కార్యక్రమానికి కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హెూలీ వేడుక సంబరాలు చిన్న పెద్ద



**మార్చ్ 15 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలంలో హెూలీ వేడుకలు మండల వ్యాప్తంగా రంగు రంగులతో సంబురంగా జరిగాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ, పట్టణ కేంద్రం లో ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు జరుపుకున్నారు, హెూలీ సంబరాల్లో పెద్ద చిన్న బేధం లేకుండా ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకొని తమ సంతోషాన్ని వెలబుచ్చుకున్నారు. చేగుంట పట్టణ కేంద్రం లో జరుపుకున్న హెూలీ సంబరాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, తాజా మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్ , ప్రముఖ సంఘ సేవకుడు, అయిత పరంజ్యోతి, రఘురాములు, చల్ల రామకృష్ణ, లక్ష్మణ్, నాగార్జున, లక్ష్మణ్ గౌడ్, శంకర్ చారి చిన్నారులతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు చందాయిపెట్, మక్కారాజ్ పెట్, బోనాల, ఇబ్రహీంపూర్, రాంపూర్, చిన్న శివనూర్,గ్రామాల పరిధిలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, వివిధ పార్టీ ల నాయకులు, యూవకులు తదితరులు పాల్గున్నారు,

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహెూమం".



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధ పురం గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు "చండీహెూమం" ఈ రోజు దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించడం జరిగినది. ముందుగా మేళతాళాల తో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహెూమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించ బడినది. ఈ హెూమంలో 25 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/- రుసుము చెల్లించి చండీహెూమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహెూమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది.
పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము
శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# హెూలీ పండగ అందరి జీవితాల్లో రంగులు నింపాలి.





- **హెూలీ పండుగ అందరూ సంతోషమైన వాతావరణం లో జరుపుకోవాలని.**
- **ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి శ్రీమతి మనీషా అన్నారు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 14,**హెూలీ పండుగ అనేది గిరిజనులు మరియు మార్వాడీలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ హెూలీ అని, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హెూలీ పండుగ జరుపుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి శ్రీమతి మనీషా అన్నారు.

శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఐటీడీఏ ఆవరణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచనల మేరకు ఆమె తన కుటుంబ సభ్యులతో మరియు ఐటిడిఏ మహిళ సిబ్బందితో ఆనందంగా కేరింతలు కొడుతూ హెూలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చిన్న పిల్లలు అందరూ కూడా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ అనేది సంతోషంగా జరుపుకోవాలని, వాగులు, వంకలు, గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మనలో ఉన్న చెడుని తొలగించు కోవాలని, ఈ సంవత్సరం పాటుగా మనం చేసినటువంటి కార్యక్రమాలు అన్నీ కూడా మర్చిపోయి ఇక నుంచి మనకు మంచి జరగాలి అని కోరుకుంటూ అలాగే సమాజానికి కూడా మంచి జరగాలని ఉద్దేశంతో హెూలీ పండుగను ప్రతి సంవత్సరం జరుపుకుంటామని, ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి బంజారా, కోయ, ఆదివాసి గిరిజన తెగలు ఎక్కువగా చేసుకునే పండుగలలో హెూలీ పండుగ ఎంతో ముఖ్యమైనదని, మనతో పాటుగా మార్వాడి సోదరులు కూడా ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని, భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో హెూలీ పండుగను దిగ్విజయంగా చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అధికారులు, ఆదివాసి గిరిజనుల కుటుంబాలు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మరి ఒకసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు.

అనంతరం ఐటీడీఏ మహిళ సిబ్బంది మరియు ఐటీడీఏ నివాస గృహాలలోని మహిళలు చిన్నపిల్లల తో కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకొని అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ,ఏసీఎంవో రమణయ్య, డి ఈ డి కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, మరియు ఐటీడీఏ లోని వివిధ విభాగాల సిబ్బంది రామకృష్ణారెడ్డి, రాందాస్, సమ్మయ్య, రమణమూర్తి, మీసాల కృష్ణయ్య, వీరాస్వామి, ప్రసాద్,మహిళా ఉద్యోగులు మాధవి, ప్రియాంక, పద్మ, సుజాత, సుధారాణి, డి ఈ డి కళాశాల విద్యార్థినిలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో పూజల్లో పాల్గొన్న కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**
హెూలీ సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.


పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం కేశవపురం లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో, నూతనంగా నిర్మించిన శివాలయం దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధం నర్సింహారావు, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గం.....!

- **సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి.....!**
- **సిపిఐ ఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభ.....**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**సమస్త మానవాళికి మార్క్ రాసిన గ్రంథమే మార్గదర్శమని మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్లు మార్క్స్ 142వ వర్ధంతి సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా రానున్న ఆర్థిక సంక్షోభానికి మార్స్ గ్రంథమే ప్రత్యన్యాయం అని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధాలకు సామ్రాజవాదాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలే కారణమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్మించడమే మార్క్స్ ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామా రావు డి సీత లక్ష్మి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు కుంజా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర కోరాడ శ్రీనివాసరావు రవి డి రామకృష్ణ ముత్తయ్య తదితరులు పాల్గొని మాకు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# పోలంపల్లిలో హెూలీ సంబరాలలో యూత్



**మార్చ్ 14 (సి కె న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు రంగోలి వైభవంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఉదయం నుంచి హెూలీ సంబరాలు, ఉత్సాహంగా సంతోషంగా, కలర్ కలర్ రంగులతో ఒకరి పైన ఒకరు చల్లుకుంటు సంబరాలు, చిన్నారుల ప్రదర్శనతో చూడముచ్చటగా వారి ఆనందాలకు అవదులు లేకుండా వారి పాటలతో కోలాటాలతో వ హెూలీ జరుపుకుంటునారు తల్లిదండ్రులు ఎంతగానో ఆనందంతో, ఈ హెూలీ సంబరాల వేడుకల్లో వారు కూడా పాల్గొని హెూలీ జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిన్ని చిన్నారులు బాలురు బాలికల పాల్గొన్నారు,

# వేదోక్తంగా అష్టలక్ష్మి యాగ ఆగ్ని ప్రతిష్టా కార్యక్రమం.





**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చ్ 14,**ప్రముఖ పుణ్య క్షేత్రం భద్రాచలం సమీప ఆంధ్రా అల్లూరి జిల్లా యటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో నేషనల్ హైవే 30 పక్కన ఈ నెల 23 వరకూ జరుగనున్న శ్రీ అష్టలక్ష్మి యాగం లో భాగంగా శుక్రవారం (ఉత్తర ఫల్గుణి నక్షత్రం రోజు)అగ్ని ప్రతిష్టా కార్యక్రమం వేదోక్తంగా జరిగింది.శ్రీ అష్ట లక్ష్మి పీఠాధిపతి పీతాంబరం రఘునాధా చార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణ లో యజ్ఞాచార్య రఘు పుంగవా చార్యులు, పొడిచేటీ రామ చంద్రాచార్యులు, గొట్టుపుల్ల సీతారామా చార్యుల తో పాటు వివిధ పుణ్య క్షేత్రాల నుంచి తరలివచ్చిన రుత్వికులచే అగ్ని ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా తొలుత విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం జరిగాయి. అనంతరం అరణి (చెక్క)తీసుకొని వేద మంత్రాల నడుమ అగ్ని మధనం చేశారు.ప్రజ్వరిల్లిన అగ్ని దేవుని ఆయా గుండాల లో ప్రతిష్టించారు.అలాగే అమ్మవారి మూల మంత్రం హవనం,భక్తులచే కృష్ణాష్టకం పఠనం జరిపించారు.అదేవిధంగా తిరుప్పావై(30 పాసురాల) సేవాకాలం,విన్నపాలు నిర్వహించారు. అలాగే స్వామి ప్రవచనంలో భాగంగా అగ్ని ప్రతిష్ట వైభవాన్ని(అగ్ని దేవుని పూజ వల్ల లభించే రెండు ఐశ్వర్యాలను)చక్కగా వివరించారు.చివరిగా పూర్ణాహుతి,తీర్థ గోష్ఠి తో ఉదయం వేళ కార్యక్రమాలు ముగిశాయి.సాయంకాల యాగశాల ఆరాధనల్లో భాగంగా సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమం లో యాగం నిర్వాహకులు కొండిశెట్టి నాగేశ్వరావు ..గాదె మాధవరెడ్డి.. భాస్కరరావు.. రామ్ రెడ్డి. కంభంపాటి సురేష్. యశోద నగేష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు



- **నియోజకవర్గంలో మరో 10 డయాలసిస్ బెడ్లు అందుబాటులోకి.**
- **200 మంది రోగులకు డయాలసిస్ సేవలు.**
- **16న కొత్తగూడెం, పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ మిషన్స్ ప్రారంభించనున్న కూనంనేని.**
- **ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కూనంనేని కృషి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**కొత్తగూడెం/పాల్వంచ : పేదవర్గాల ప్రభుత్వ వైద్య శాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిరో డయాలసిస్ మిషనలు పెంచి సేవలను విస్తరించడం తో అదేవిహంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికలవరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిసిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషిన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు. పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాదాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరు చేయించగలిగారు. ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. మర్చి 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గం లో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయి లో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషిన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది, ఎందుకు సంబందించిన సర్వే కూడా పూర్తి కాగా నెలరోజుల వ్యవధి లో మరి ఐదు మిషిన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గం లోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండాగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్య శాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పెదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం కూనంనేని చేస్తున్న కృషిని పేదవర్గాల హర్షిస్తున్నాయి.

# స్పీకర్ ను అవమానించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

## మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు



**మార్చ్ 14, (సి.కె న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం నాడు మీడియాతో చేగుంట మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మాట్లాడుతూ, నిండు అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానిస్తూ మాట్లాడిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని ఏథిక్స్ కమిటీ ద్వారా వెంటనే రద్దు చేయాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆయన ప్రకటన విడుదల చేశారు. శాసనసభ స్పీకర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఉద్దేశ్యపూర్వకంగానే జగదీశ్వర్ రెడ్డి తన స్థాయిని మర్చిపోయి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ దళితుడిని సీ ఏం చేస్తానని చేయలేదన్నారు. దళితులకు డబల్ బెడ్ రూమ్, దళిత బంధు, మూడు ఎకరాల భూమి అంటూ ఎన్నో ప్రలోభాలు పెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసిందన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి దళిత ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను సస్పెండ్ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.దళితులను పథకాల పేరుతో నిండా ముంచిన బీ ఆర్ ఎస్ కు ప్రజలే 2023 ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దళితుడిని అసెంబ్లీలో స్పీకర్ ను చేస్తే బీ ఆర్ ఎస్ కు మింగుడుపడటం లేదన్నారు.ఆరు గ్యారంటీల అమలుతో ప్రభుత్వం ప్రజల ఆదరణను పొందుతుంటే బీ ఆర్ ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవలే రూ. 6 వేల కోట్లతో పలు కార్పొరేషన్ల స్కీం లు ప్రకటించి ఎస్సీ, ఎస్టీ, బీ సీ నిరుద్యోగ యువతకు అండగా నిలవడం బీ ఆర్ ఎస్ కు నచ్చడం లేదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికైన స్పీకర్ పట్ల సభ గౌరవ మర్యాదలు కాపాడకుండా అనుచితంగా మాట్లాడిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని బేషరత్ గా క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆయన శాసన సభ సభ్యత్వం రద్దు చేసేవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల్ ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మండల ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, మండల సేవాదళ్, పుర ఆగం, మండల్ యూత్ ఉపాధ్యక్షుడు, రాజు, వివిధ గ్రామాల ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు, కొండి మల్లేశం, కార్యకర్తలు రాజు, లక్ష్మణ్, స్వామి, యాదగిరి, రమేష్, అంజి, రమేష్, చిన్నరమేష్, తదితరులు పాల్గొన్నారు

# దళిత కుటుంబాలకు ఇసుక ర్యాంపులు సొసైటీ లను కేటాయించాలి.

● మాల జన సమితి డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**అశ్వాపురం మండల కేంద్రం. కాల బజార్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ మాట్లాడుతూ తరతరాలుగా దళిత కుటుంబాలు అనేక వివక్షలు ఎదుర్కొంటూ కూడు కోసం గూడు కోసం నిత్య అవస్థలు పడుతూ అనారోగ్య పాలవుతూ జీవితం గడుపుతున్నారని చెట్టి సురేష్ అన్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషనర్ చైర్మన్ ఈ ప్రాంతంలో నివసించే దళితులను స్థితిగతుల పై సమగ్ర అవగాహన ఉంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గం లో దళితులపై దయచూపి ఈ ప్రాంతంలోని దళిత కుటుంబాలకు ప్రత్యేకమైన ఇసుక ర్యాంపు సొసైటీలను ఏర్పాటు చేసి దళితులకు ఆర్థికంగా అభివృద్ధి పరచాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో చెట్టి మల్లేష్. జూపల్లి ధ్రువ కుమార్. ఎనోన్. తదితరులు పాల్గొన్నారు

# ఈ బయ్యారం ఎస్సై కు ఉత్తమ ప్రశంసా పత్రం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 14,**
లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారం చేసినందు కు ఈ బయ్యారం ఎస్సై రాజకుమార్ కు, కోర్టు కానిస్టేబుల్ కిషోర్ కు ప్రభుత్వం తరఫున ఉత్తమ ప్రశంసాపత్రం లభించింది. ఈ ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రా చేతుల మీదుగా ఎస్ఐ రాజకుమార్, కానిస్టేబుల్ కిషోర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ మార్గమే రాజ మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణం లో ప్రజలు జీవించాలని ఆయన కోరారు. అవార్డును ఎస్పీ చేతుల మీదుగా అందుకోవడం తమకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్ ను, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి , ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు

# మండల కేంద్రంలో హెూలీ సంబరాలు







**మార్చ్ 14 (సి కె న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ కేంద్రంలో మరియు పొలంపల్లి చందాయి పేట, గ్రామాలలో శుక్రవారం నాడు రంగోలి వైభవంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఉదయం నుంచి హెూళీ సంబరాలు, ఉత్సాహంగా సంతోషంగా, కలర్ కలర్ రంగులతో ఒకరి పైన ఒకరు చల్లుకుంటు సంబరాలు, చిన్నారుల ప్రదర్శనతో చూడముచ్చటగా వారి ఆనందాలకు అవదులు లేకుండా వారి పాటలతో కోలాటాలతో వ హెూళీ జరుపుకుంటునారు తల్లిదండ్రులు ఎంతగానో ఆనందంతో, ఈ హెూళీ సంబరాల వేడుకల్లో వారు కూడా పాల్గొని హెూళీ జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిన్ని చిన్నారులు బాలురు బాలికల పాల్గొన్నారు,


# భద్రాచలం సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇల్లు కాలిపోయిన కుటుంబాలకు చేయూత

### నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**సి కె న్యూస్ ప్రతినిధి:**బట్టలు, గిన్నెలు, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, బియ్యం ఇచ్చి మానవత్వాన్ని, మానవ హృదయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు
నేషనల్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు
భద్రాచలం లోని దుమ్ముగూడెం మండలంలో పెద్ద నల్లబెల్లి గ్రామంలో కంగల వీరాస్వామి, వెంకన్న కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకున్న భద్రాచలం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణుల త్యాగము వెలకట్టలేనిది. తినే తిండి కట్టుకునే బట్ట ,ఉండే ఇల్లు అన్నీ కాలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాల గూర్చి తెలుసుకున్న మన నేషనల్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి గారు వెంటనే స్పందించి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి తో ఆలోచించి మిగతా భద్రాచలం టీం ను తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకున్న తీరు మానవ హృదయాలను ప్రతిబింబ చేసింది. సేవ చేయడంలో, సహాయం చేయడంలో భద్రాచలం సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ముందంజలో ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు
సఖి జాతీయ మహిళా మండలి సేవా దృక్పథంతో ఏర్పడినదని, ఇప్పటికే 1370 కుటుంబాలకు సేవ చేసి ప్రపంచ చరిత్రలో ఏ ఒక్క ఆర్గనైజేషన్ చేయలేని మంచి పనులను సఖీ జాతీయ మహిళా మండలి తరఫున చేస్తున్నందుకు మేము చాలా గర్వపడుతున్నామని ఫౌండర్అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు
సేవే మార్గం-సేవే లక్ష్యం-సేవే పరమావధి అనే లక్ష్యంతో సఖీజాతీయ మహిళా మండలి ముందుకు పోతున్నది
ఈ కార్యక్రమంలో సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ జాయింట్ సెక్రెటరీ కుంజరమాదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి, స్టేట్ సెక్రటరీ గుంజా సమ్మక్క, జిల్లా సహాయ కార్యదర్శి తుష్టి లక్ష్మి, నేషనల్ కమిటీ మెంబర్ భూక్య హేమలత, డివిజన్ ప్రెసిడెంట్ రాదా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రియాంక, భద్రాచలం డివిజన్ జనరల్ సెక్రటరీ నాగమణి, స్టేట్ జాయింట్ సెక్రటరీ కోమరం నిర్మల తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసంతాన వేణుగోపాల స్వామి తిరు కల్యాణం.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో గోదావరి నదీతీరాన కొలువైన శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఎ తిరుకల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12.06 గంటలకు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. తాళ్లూరి రాజాశ్రీకృష్ణ-గాయత్రీ, తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కల్యాణం లో తాళ్లూరి జయ శేఖర్ నీలిమ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు స్వర్ణ కిరీటాలు బహుకరించారు .తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ఎన్నారైలు డాక్టర్ అనితారాణి-గొట్టిపాటి ప్రవీణ్కుమార్, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ- విజయ రేణుక దంపతులు కుటుంబసభ్యులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారికి తాళ్లూరి కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణానికి వచ్చిన భక్తులకు భారీగా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రమేష్, చేకూరి ప్రసాద్, మదపాటి ప్రకాష్, మోహనరావు, తాళ్లూరు జగన్నాధరావు, మహంకాళి రామారావులతో పాటు, వివిధ గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు చేగుంట ఎంపీపీ శ్రీనివాస్



**మార్చ్ 14 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలం ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు హెూలీ పండుగ పురస్కరించి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. సహజ రంగులతో పండుగ జరుపుకోవాలని చేగుంట ఎంపీపీ మాసల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చేగుంట మండల వ్యాప్తంగా వ్యాప్తంగా నిండు చెరువులు మత్తడి దునుకుతూ,పాడి పంటలతో ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండగను జరుపుకోవాలని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు. పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని,వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హెూలీ పండుగ స్వాగతం పలుకుతుందని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెూలీరూపంలో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదన్నారు.

# అనుమానాస్పదంగా యువకుడు మృతి





**మార్చ్ 14 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో పులబోయిన శేఖర్, ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చేగుంట పట్టణ కేంద్రంలో గల రైల్వే బ్రిడ్జి వద్ద శివమై కనిపించాడు, చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన పుల్ల బోయిన శేఖర్ (26) గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు, శుక్రవారం ఉదయం వడ్డియారం రైల్వే అండర్ బ్రిడ్జి కింద మృతదేహం కనిపించింది, ఇది గమనించిన స్థానికులు చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు, సంఘటనస్థానికి చేరుకున్న చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు,

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: ఇంచార్జి దద్దాల




**( సీ కే న్యూస్) పామూరు మార్చి 14:**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం పామూరు టౌన్ లో మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా ఆధ్వర్యంలో పామూరు టౌన్ విరువూరు రోడ్డు లో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య,జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి,సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,వైస్ సర్పంచ్ మండల యూత్ అధ్యక్షులు యాదల సాయి కిరణ్,గట్లా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,జొన్నలగడ్డ గోవిందయ్య, ఎంపీటీసీ షేక్ అబ్దుల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్ షేక్,మహమ్మద్ హుస్సేన్,కో-ఆప్షన్ షేక్ నాయబ్ రసూల్,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, వార్డు మెంబెర్ నాయబ్ రసూల్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు,సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు,షేక్ కాలేషా, చల్లా సుబ్బారావు, మద్దెల హరీష్,షేక్ రసూల్, షేక్ మీరా మొహిద్దీన్, షేక్ సిటిజన్ నాయబ్ రసూల్,షేక్ మస్తాన్,మన్నం మాధవ, చింతలపూడి మల్లికార్జున రెడ్డి,పాలేటి ప్రేమకుమార్,సోషల్ మీడియా సభ్యులు షేక్ నాయబ,షేక్ సుభాని,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,సర్పంచ్ నారాయణరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,ఈర్ల శ్రీను, కంటూ కేశవ, మోటు, ఇర్రి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబుపై కేడర్ గుర్రు...లోకేశ్ తో షేర్

**విజయవాడ, మార్చి 13,** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి



సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్ధన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

# కలకలం రేపుతున్న విజయసాయిరెడ్డి లీక్స్

**విజయవాడ, మార్చి 14,** వైసీపీ హయాంలో మద్యం సరఫరాలో అవకతవకలు జరిగాయని టీడీపీ ఆరోపిస్తుంటే.. అలాంటిదేమీ లేదు.. అంతా పారదర్శకంగానే జరిగిందని వైసీపీ గట్టిగా వాదిస్తోంది. ఇలాంటి టైమ్‌లో.. విజయసాయి రెడ్డి పేల్చిన లిక్కర్ బాంబ్.. ఆంధ్రా పాలిటిక్స్‌ని కుదిపేస్తోంది.నిప్పు లేనిదే పొగ రాదు. ఎంతో కొంత నిజం లేనిదే.. విమర్శలు, ఆరోపణలు రావు! ఇప్పుడు.. ఏపీలో లిక్కర్ స్కామ్ గురించి వినిపిస్తున్న చర్చలు, నాయకుల మాటలు వింటుంటే.. ఇదే అనిపిస్తోంది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ బలంగా చెబుతుంటే.. అలాంటిదేమీ లేదని వైసీపీ చెబుతూ వస్తోంది. ఈ విషయంలో రెండు పార్టీలు దెబ్బలాడుకుంటున్న సమయంలో.. వైసీపీలో కీలకంగా పనిచేసిన విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటివరకు ఈ లిక్కర్ స్కామ్ విషయంలో కొంత కన్ఫ్యూజన్ ఉన్నా.. విజయసాయి రెడ్డి చెప్పిన మాటలు విన్నాక.. తెరలన్నీ తొలగిపోతున్నట్లనిపిస్తోంది.విజయసాయి రెడ్డి వెర్షన్. ఇందులో.. ఇంకో డౌటే అవసరం లేదు. తమ హయాంలో మద్యం సరఫరాలో అవకతవకలే జరగలేదని వైసీపీ గట్టిగా వాదిస్తున్న సమయంలో.. విజయసాయి రెడ్డి పేల్చిన లిక్కర్ బాంబ్ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. లిక్కర్ స్కామ్‌లో.. కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని తేల్చి చెప్పేశారు. మద్యం సరఫరా అవకతవకల్లో.. పాత్రధారి, సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనన్నారు. దాంతో.. లిక్కర్ విషయంలో టీడీపీ ఆరోపిస్తున్నట్లుగా.. స్కామ్ జరిగిందనే విషయాన్ని విజయసాయి చెప్పకనే చెప్పారనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే.. ఈ వ్యవహారానికి సంబంధించి సీఐడీ కేసు నమోదు చేసింది. దానిపై.. వేగంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఎఫ్ఐఆర్‌లోనూ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరు ఉంది. పైగా.. ఇతను వైసీపీ హయాంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. ఆ పార్టీలో కీలక నేతగానూ, పార్టీ పెద్దలకు సన్నిహితుడిగానూ కసిరెడ్డికి పేరుంది. అతని కనుసన్నల్లోనే లిక్కర్ స్కామ్ జరిగిందని విజయసాయి రెడ్డి చెప్పడంతో.. ఏపీలో నెక్స్ట్ ఏం జరగబోతోందనేది ఆసక్తి రేపుతోంది. అంతేకాదు.. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి త్వరలోనే మరిన్ని విషయాలు బయటపెడతానని చెప్పడం కూడా.. పొలిటికల్‌గా మరింత హీట్ రేపుతోంది.వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీపై.. శాసనమండలిలోనూ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాల్లో అవకతవకలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. సిట్ విచారణకు ఆదేశించిన వెంటనే కీలక పత్రాలు తగలబెట్టేశారన్న ఆరోపణల్ని.. వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఖండించారు.వైసీపీ ప్రభుత్వంలో వేల కోట్ల మేర లిక్కర్ స్కామ్ జరిగిందనేది కూటమి నేతల ప్రధాన ఆరోపణ. దీనిపై.. ఇప్పటికే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి ప్రత్యేక విచారణ జరుపుతోంది. ఈ కేసులో వైసీపీలోని కొందరు ముఖ్య నేతల పాత్ర ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు విజయసాయి రెడ్డి మరో కీలక వ్యక్తి పేరు బయటపెట్టారు. దాంతో.. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందనే విషయం దాదాపుగా క్లియర్ అయిపోయింది. ఎందుకంటే.. గత ప్రభుత్వంలో విజయసాయి రెడ్డి కీలకంగా పనిచేశారు. ఆయనకు అన్నీ తెలుసని.. కీలక ఆధారాలు సైతం ఆయన దగ్గర ఉండొచ్చని అనుమానిస్తున్నారు.రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పిన విజయసాయి రెడ్డి.. వైసీపీ హయాంలో రహస్యాల గుట్టు మొత్తం విప్పేస్తున్నారనే చర్చ కూడా సాగుతోంది. దాంతో.. వైసీపీలోని కీలక నేతలకు చిక్కులు తప్పవంటున్నారు. ప్రధానంగా.. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు ఏమీ లేకుండా.. డిస్టిలరీల నుంచి నేరుగా మద్యం తెచ్చి అమ్ముకున్నారని.. అలా వేల కోట్లు వెనకేశారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు.. వాటికి బలం చేకూర్చేలా విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు చేయడం.. వైసీపీలో కలకలం రేపుతోంది. ఇదే సమయంలో.. రాష్ట్ర రాజకీయాల్లోనూ.. ఈ వ్యవహారం హాట్ డిబేట్‌గా మారింది.కొత్త లిక్కర్ పాలసీ,



దశలవారీగా మద్య నిషేధం, ప్రభుత్వమే వైన్ షాపులు నిర్వహించే విధానం ముసుగులో.. వైసీపీ పెద్దలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారనేది.. చాలా రోజులుగా వినిపిస్తున్న ప్రధానమైన ఆరోపణ. ఈ లిక్కర్ స్కామ్‌లో.. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు కూడా ఉన్నాయి. డిస్టిలరీస్‌ని చేజిక్కించుకోవడం నుంచి కొత్త బ్రాండ్ల తయారీ దాకా అంతా మాఫియా తరహాలో జరిగిందనే వాదనలున్నాయి. అసలు లిక్కర్ స్కామ్ విషయంలో.. వైసీపీ ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోపణలేంటి? నెక్స్ట్ ఏం జరగబోతోంది?ఏపీ లిక్కర్ స్కామ్‌లో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిదే ప్రధాన పాత్ర అని తెలుగుదేశం నేతలు గట్టిగా ఆరోపిస్తున్నారు. మద్యం కంపెనీలతో సంప్రదింపులు జరపడం, అడిగినన్ని ముడుపులు ఇచ్చేందుకు అంగీకరించిన సంస్థలకే.. లిక్కర్ సప్లై ఆర్డర్లు దక్కేలా చూడటం, వారి నుంచి వసూలు చేసిన ముడుపుల్ని.. బిగ్ బాస్‌కు చేర్చడంలో.. మిథున్ రెడ్డే కీలకంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. ఇందుకోసం.. వైసీపీ హాయంలో ఐటీ శాఖ సలహాదారుగా పనిచేసిన.. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ముందుపెట్టి.. భారీ నెట్‌వర్క్ రన్ చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఒక్కో మద్యం కేసుకు.. 150 నుంచి 450 వరకు వసూలు చేశారంటున్నారు. ఈ లెక్కన.. నెలకు 60 కోట్ల చొప్పున నాలుగేళ్లలో 3 వేల కోట్లు కొల్లగొట్టారని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు.ఈ వసూళ్ల నెట్‌వర్క్ రూపకల్పన, అది పక్కాగా అమలయ్యేలా చూడటం వెనుక మాస్టర్ మైండ్.. ఎంపీ మిథున్ రెడ్డేనని టీడీపీ నేతలు అంటున్నారు. లిక్కర్ కంపెనీల నుంచి కొనుగోలు చేసిన మద్యానికి.. బేసిక్ రేటుని అడ్డగోలుగా పెంచేసి.. అనుచిత లబ్ధి పొందారని అంటున్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని.. ఈ స్కామ్‌ని అంతా తానై నడిపించారని చెబుతున్నారు. అంతేకాదు.. డిస్టిలరీల్లో పాగా వేసి.. వివిధ బ్రాండ్ల మద్యం తయారుచేయించి.. వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు ఇప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే.. ఏపీలో అతిపెద్ద డిస్టిలరీల్లో ఒకటైన నంద్యాలలోని.. ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌తో పాటు మరో డిస్టిలరీని అనధికారికంగా ఆయన గుప్పిట్లోకి తెచ్చుకున్నారని.. అక్కడే పెద్ద ఎత్తున కొత్త బ్రాండ్లు తయారు చేయించారని ఆరోపిస్తున్నారు. వాటికే.. 2701 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ దగ్గర మొత్తం 235 మద్యం సరఫరా కంపెనీలు నమోదై ఉన్నాయి. అందులో 168 ఏపీలోనివే. వాటిలో.. కేవలం ఏడు సంస్థలకే 9221 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చారు. అంటే.. 7 సంస్థలకే 60 శాతం విలువైన ఆర్డర్లు కట్టబెట్టారనే విమర్శలున్నాయి. వీటిలో.. అత్యధికంగా గత సర్కార్ పెద్దలకు అస్మదీయ కంపెనీలుగా ఉన్నవాటికి, ముడుపులు చెల్లించిన సంస్థలకేనని.. తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా.. అదాన్ డిస్టిలరీస్.. విజయసాయి రెడ్డి అల్లుడైన రోహిత్ రెడ్డి బినామీ సంస్థ అనే ఫిర్యాదులు కూడా ఉన్నాయ్. దీనికి సొంతంగా ఒక్క డిస్టిలరీ లేదు. విశాఖ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, పీఎంకే డిస్టిలేషన్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ని.. సబ్ లీజు పేరిట ఆధీనంలోకి తీసుకొని.. అక్కడ ఉత్పత్తి చేసిన బ్రాండ్లను.. ఈ అదాన్ డిస్టిలరీస్ సంస్థ సరఫరా చేసినట్లుగా తెలుస్తోంది.మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న సంస్థల నుంచి ముడుపుల వసూళ్లకు కూడా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ చెల్లింపుల వ్యవహారాలు చూసేందుకు ప్రతి లిక్కర్ కంపెనీ, డిస్టిలరీ సంస్థ నుంచి ఒకరిని ప్రతినిధిగా నియమించుకున్నారట. అతను.. తనకు బాగా నమ్మకస్తులైన ఇద్దరు, ముగ్గురిని క్యాష్ హ్యాండ్లర్లుగా నియమించుకొని.. వారికి ముడుపుల సొత్తు అప్పజెప్పేవారట. వాళ్లు.. ఇందులో కీలకంగా ఉన్నటువంటి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియమించిన కొరియర్లకు సొత్తు అప్పగించేవారని చెబుతున్నారు. ఎప్పుడూ ఒకేచోట కాకుండా.. వేర్వేరు ప్రాంతాల్లో ముడుపులు అందజేసేవారని.. ఎప్పటికప్పుడు ఫోన్ నెంబర్లు మార్చేసే వారని అంటున్నారు.ఇక.. ఈ సొమ్ము మొత్తాన్ని ఒక చోటుకు చేర్చేందుకు.. ఓ కీలక వ్యక్తిని ఆర్గనైజర్‌గా నియమించారని.. ఆ నగదు మొత్తాన్ని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చేర్చేవారని అంటున్నారు. అతని దగ్గర్నుంచి.. పార్టీలోని మరో కీలక నేతకు వెళ్లేదంటున్నారు. అలా వచ్చిన బ్లాక్ మనీని వివిధ రూపాల్లోకి మార్చి.. బిగ్ బాస్‌కు చేర్చేవారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు.. వైసీపీలో కీలకంగా పనిచేసి.. పార్టీకి దూరమైన విజయసాయి రెడ్డి కూడా లిక్కర్ స్కామ్‌లో పాత్రధారి, సూత్రధారి అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని చెప్పడం కూడా ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఏదేమైనా.. లిక్కర్ స్కామ్ జరిగిందా? లేదా? అనే విషయంలో.. విజయసాయి మాటలతో కొంత క్లారిటీ అయితే వచ్చేసింది. సిట్ దర్యాప్తుతో.. అతి త్వరలోనే అసలు విషయంలో ఏపీ అంతటా రీసౌండ్‌లో వినిపిస్తుందనే చర్చ సాగుతోంది.

## కెమెరా ముందు పులి... జైల్లో పిల్లి!

మీరు మారిపోయారు సార్'... ఒక సినిమాలో ఆయన డైలాగ్ ఎంత పాపులర్ అంటే? క్యారెక్టర్ మార్చుకున్న ప్రతి ఒక్కరి గురించి చెప్పే సమయంలో ఆ డైలాగ్ వాడుతున్నారు. బహుశా ఆయన కూడా ఊహించి ఉండరేమో... తన గురించి ఈ డైలాగు వాడే రోజు ఒకటి వస్తుందని! రెండు వారాల జైలు జీవితంలో ఆయనను చూసిన పోలీసులు, కోర్టులో ఆయన ప్రవర్తన గమనించిన జనాలు 'మీరు మారిపోయారు సార్' అంటున్నారు. 'వీధిలో పులి ఇంట్లో పిల్లి' అనే సామెత వినే ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో కెమెరా ముందు ఆయన విశ్వరూపం చూసిన జనాలు, ఇప్పుడు జైలులో ఆయన ప్రవర్తన తెలిసిన మనుషులు చెప్పే మాట ఒక్కటే... 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని. ప్రతి దానికి ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దు మీరి ఆయన మాట్లాడిన సందర్భాలు తెలుగు ప్రజలకు ఇంకా గుర్తు. కెమెరా కనిపిస్తే చాలు... ఎవరి గురించి మాట్లాడుతున్నాం? ఏం మాట్లాడుతున్నాం? అనేది మరచి మహిళల గురించి తప్పుగా మాట్లాడిన రోజులు ఉన్నాయి.ఇప్పుడు ఆయన మెడకు మాటలు (తప్పులు) చాలా అంటే చాలా బలంగా చుట్టుకున్నాయి. మర్రిచెట్టు ఊడల్లా పెనవేసుకుపోయాయి. పీకేద్దాం అని ప్రయత్నించినా కుదరడం లేదు. కేసులు బలంగా ఉండటంతో జైలులో రెండు వారాలు గడపాల్సి వచ్చింది. దాంతో మనిషి బాగా కృంగిపోయాడని సమాచారం. కోర్టులో వెక్కి వెక్కి ఏడ్చినట్టు వార్తలు వచ్చాయి. కోర్టులో కంటే ముందు జైలులో ఏడ్చిన సందర్భాల్లో ఉన్నాయట. దాంతో 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని ఆయన గురించి 'ఆఫ్ ది రికార్డ్' గుసగుసలు వినబడుతున్నాయి.రచయితగా ఆయనకు వందల సినిమాలు రాసిన అనుభవం ఉంది. నటుడిగానూ చాలా సినిమాలు చేశారు. ఐదు పదుల జీవితాన్ని చూశారు. అదంతా ఏమైందో ఏమో... అధికారం ఎవరి శాశ్వతం కాదని గుర్తించలేకపోయారో ఏమో?ఒక పార్టీకి, ఒక నాయకుడికి మద్దతు పలకడం తప్పు కాదు. అది వ్యక్తిగతం. రాజకీయాలలో పార్టీలు మారడం, తమ తమ అభిమాన నాయకులను మార్చడం సహజం. హీరోలు విలన్లు ఎవరూ లేరు ఈ నాటకంలో అని చెప్పినట్టు పరిస్థితులకు తగ్గట్టు చాలా మంది మారుతూ ఉంటారు. ఏ గట్టున ఉన్నా సరే నోరు అదుపులో పెట్టుకోవడం ముఖ్యం కదా!'వడ్డించే వాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా పర్వాలేదు' అనేది ఒక సామెత. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడినా చెల్లుతుంది. ఒక్కసారి అధికారం కోల్పోయిన తర్వాత చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సి వస్తుందని లాజిక్ మర్చిపోతే ఎలా!? అందుకు చక్కటి ఉదాహరణ తాజా అరెస్ట్ అనేది రాజకీయ వర్గాలలో సైతం చర్చకు వస్తోంది.జైలు జీవితం సినిమాలలో చూపించినట్లు ఉండదని ఆయనకు బాగా అర్థం అయ్యిందట. కానిస్టేబుల్ క్యారెక్టర్ చేయడం వేరు, జైలులో ఉన్నప్పుడు కానిస్టేబుల్స్ మన పట్ల ప్రవర్తించే విధానం వేరని తెలిసి వచ్చిందట. దాంతో వెక్కి వెక్కి ఏడ్చినట్లు, గుక్క పెట్టినట్లు తెలుస్తోంది. రెండు వారాల జైలు జీవితం ఆయనలో జ్ఞానోదయం కలిగించిందో లేదో గానీ... మెంటల్ కృష్ణ మెంటల్లీ వెరీ వీక్ అంటున్నారు దగ్గర్నుంచి చూసిన జనాలు. కెమెరా ముందు మాట్లాడడం వేరు, మనల్ని ప్రశ్నించే వ్యక్తులు లేనప్పుడు ఇష్టం వచ్చినట్లు చెప్పడం వేరు... కేసులతో కోర్టుల చెట్టు తిరగడం వేరు, పోలీసులతో పాటు న్యాయమూర్తులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వేరు. లాజిక్స్, లా పాయింట్స్ బయటకు తీసి ప్రశ్నలు అడుగుతుంటే బిక్క మొహం వేసే బదులు... ఆయనను చూసి కెమెరా ముందు రెచ్చిపోయే జనాలు ముందు జాగ్రత్త పడడం మంచిదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో వ్యక్తం అవుతోంది. ఇంతకీ ఆయన నిజంగా మారిపోయారా? లేదంటే బెయిలు బయటకు రావడం కోసం తనలో ఉన్న నటుడిని బయటకు తీసి నిజమనేట్టు నమ్మించారా!? వెయిట్ అండ్ సీ.

## నాగబాబుకు సినిమాటోగ్రఫీ మంత్రి..?

**విజయవాడ, మార్చి 13,** : జనసేన నేత నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నికవుతున్నారు. ఈరోజు సాయంత్రం అధికారిక ప్రకటన వెలువడనుంది. ఐదు స్థానాలకు ఐదుగురే నామినేషన్లు వేయడం, స్క్రూటినీలో అన్నీ నామినేషన్లు సక్రమంగా ఉండటంతో ఇక ఎన్నికల అధికారి ప్రకటించడమే తరువాయి. అయితే తర్వాత నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని ఇటు పవన్ కల్యాణ్, అటు చంద్రబాబు నాయుడు బహిరంగంగానే చెప్పారు.దీంతో ఎన్నికయిన తర్వాత ఈ నెలలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన వెంటనే నాగబాబును మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ అయి నాగబాబు అమాత్యుడిగా మారనున్నారు.ఇక నాగబాబుకు ఇచ్చే పోర్ట్ ఫోలియోపైనే చర్చ జరుగుతుంది. ప్రస్తుతం మంత్రి వర్గంలో ఒక స్థానం మాత్రమే ఖాళీగా ఉంది. ఆ స్థానం నాగబాబు కోసమే రిజర్వ్ చేశారని అందుకే జులైలో ఏర్పాటయిన మంత్రివర్గంలో ఒకటి ఖాళీగా ఉంచారని చెబుతున్నారు. తొలుత రాజ్యసభ అనుకున్నప్పటికీ దానికంటే మంత్రివర్గంలో ఉంటేనే జనసేనను మరింత బలోపేతం చేయవచ్చని పవన్ కల్యాణ్ భావించి ఈ మేరకు ఆయనను ఎగువ సభకు పంపడం కంటే రాష్ట్రానికే పరిమితం చేయాలని నిర్ణయించి ఈ విషయాన్ని చంద్రబాబుకు చెప్పడంతో ఆయన కూడా అందుకు అంగీకరించారు. అయితే నాగబాబుకు ఇప్పుడు ఏ మంత్రి పదవి ఇస్తారన్నది చర్చనీయాంశమైంది. నాగబాబుకు సినిమాటోగ్రఫీకి సంబంధించిన శాఖ ఇవ్వరన్నది గట్టిగా చెప్పొచ్చు. ఎందుకంటే తమ కుటుంబంలో టాలీవుడ్ లో ఎక్కువ మంది ఉండటం, వారు నటులుగా ఉండటంతో ఆ శాఖను తీసుకునేందుకు నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కూడా అంగీకరించరు. దీంతో క్రీడలు, యువజన సర్వీసుల శాఖను నాగబాబుకు కేటయిస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. ప్రస్తుతం ఈ శాఖను రాజంపేటకు చెందిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చూస్తున్నారు. వీటితో పాటు ప్రధానమైన రవాణా శాఖను కూడా పర్యవేక్షిస్తున్నారు. ఆయనను రవాణాశాఖకు మాత్రమే పరిమితం చేసి నాగబాబును క్రీడలు, యువజన సర్వీసుల శాఖను అప్పగిస్తే ఇటు పార్టీకి కూడా ఉపయోగం ఉంటుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఇప్పటి వరకూ అయితే ఇదేశాఖ కేటాయిస్తారన్న ప్రచారం అసెంబ్లీలో లాబీయింగ్ జరుగుతుంది.

## అమరావతిలో కీలక పరిణామం.. ప్రభుత్వం ఫుల్ ఫోకస్

విజయవాడ, మార్చి 14, : అమరావతి రాజధాని నిర్మాణం పై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పునర్నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభించాలని నిర్ణయించింది. అటు క్యాబినెట్ సబ్ కమిటీ సైతం కీలక సూచనలు చేసింది. కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి సాయం ప్రకటించింది. కీలక రవాణా, రైల్వే ప్రాజెక్టులను సైతం మంజూరు చేసింది. ప్రపంచం గుర్తించదగ్గ రాజధానుల్లో అమరావతిని చేర్చాలని చంద్రబాబు భావిస్తున్నారు. 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని చూస్తున్నారు. అయితే ఈ నెల 15న అమరావతి పరిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వెంకటపాలెం లో గల శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం జరగనుంది. సీఎం చంద్రబాబు తో పాటు పలువురు మంత్రులు హాజరు కానున్నారు.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ అమరావతిని రాజధానిగా ప్రకటించింది. 2018లో సీఎం చంద్రబాబు వెంకటపాలెంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2019లో శంకుస్థాపన కూడా చేశారు. అటు తరువాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతిని నిర్వీర్యం చేసింది. కానీ ఈ ఆలయ నిర్మాణాన్ని మాత్రం పూర్తి చేసింది. 2022లో వైభవంగా ప్రారంభించారు ఈ ఆలయాన్ని. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అధికారుల సమీక్ష వెంకటపాలెం శ్రీవారి ఆలయంలో.. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని టీటీడీ కార్యనిర్వాహణ అధికారి శ్యామలరావు సమీక్ష చేశారు. శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఈ సమావేశం జరిగింది. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు. శ్రీనివాస కళ్యాణం పై అమరావతి గ్రామాల్లో టీటీడీ ప్రచార రథం పై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి అవకాశం ఉండడంతో.. ఆలయ ప్రాంగణంలో గ్యాలరీలు, క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించామని.. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా వాహనాలను ఎక్కడ నిలపాలనే విషయాన్ని భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తామని తెలిపారు. మొత్తానికైతే అమరావతిలో భారీ ఈవెంట్ కు ప్లాన్ చేసింది తిరుమల తిరుపతి దేవస్థానం.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

## పదవులన్నీ ఇక వారికే.. పనిచేసిన వారికి తర్వాతేనా?

రెండు తెలుగు రాష్ట్రాలను వారసత్వ రాజకీయాలే శాసిస్తున్నాయి. కుటుంబ రాజకీయాలే ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల్లోనే ఇది ఎక్కువగా ఉంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీకి ఇది కొద్దిగా దూరమయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు మాత్రం వారసత్వ రాజకీయాలు అందిపుచ్చుకుంటున్నాయి. వారిదే హవా నడుస్తుంది. వారికే పార్టీ పగ్గాలయినా.. ప్రభుత్వ పదవులయినా.. పార్టీ జెండా మోసిన వారిని కాకుండా కుటుంబ సభ్యులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ తప్పదు. వారు లేకుంటే నాయకత్వం లేదు. వారి వల్లనే పార్టీ నిర్మాణం దగ్గర నుంచి అవసరమైన అన్ని పనులు జరుగుతుండటంతో వారిని విస్మరించి, కాదని వేరే ఏమీ చేయలేని పరిస్థితి పార్టీ అధినేతలది.

**తెలంగాణలోనూ...**

తెలంగాణలో బీఆర్ఎస్ ఫక్తు కుటుంబ పార్టీగా ముద్ర పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుమారుడు కేటీఆర్ మంత్రిగా ఉన్నారు. మేనల్లుడు హరీశ్ రావు మంత్రిగా ఉన్నారు. కుమార్తె కల్వకుంట్ల కవిత రాజ్యసభ, పార్లమెంటు లేదంటే ఎమ్మెల్సీగానో పదవులు పొందారు. ఇక కేసీఆర్ సోదరుడు మేనల్లుడు సంతోష్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ఇలా అందరూ వాళ్లే. ఇదే పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమయిందన్న విశ్లేషణలు వినపడ్డాయి. అయినా అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఆ నలుగురే పార్టీని నడుపుతన్నారు. అంతకు మించి వేరే ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే వందల కోట్ల రూపాయల నిధులున్న పార్టీ బాధ్యతలను వేరే వారికి అప్పగించే సాహసాన్ని గులాబీ బాస్ చేయరనే చెప్పాలి.

**టీడీపీ, వైసీపీలోనూ...**

ఇక తెలుగుదేశం పార్టీలో కూడా ఏపీలో ఫక్తు వారసత్వ రాజకీయాలను నడుపుతుంది. మొన్నటి ఎన్నికల్లో ఐదు టిక్కెట్లు ఆ కుటుంబానికే దక్కాయి. చంద్రబాబు, లోకేశ్, నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురంద్రీశ్వరి, శ్రీభరత్ లు టిక్కెట్లు పొంది చట్టసభలకు ఎన్నికయ్యారు. మంత్రి వర్గంలోనూ నారా కుటుంబం నుంచి ఇద్దరున్నారు. పార్టీ పదవులను కూడా వారిద్దరే చూసుకుంటున్నారు. దీంతో ఒక కుటుంబం చేతిలోనే పార్టీ ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అలాగే విపక్ష నేత వైసీపీ అధినేతజగన్ కూడా అదే తరహా రాజకీయాల నుంచి వచ్చారు. తండ్రి వైఎస్ వారసత్వరాజకీయాలను అందుకుని సొంత పార్టీ పెట్టుకున్నారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్ పనిచేస్తున్నారు. ఇక అధికారంలో ఉన్నప్పుడు జగన్ బంధువులు అనేక మంది టిక్కెట్లు పొందారు. పదవులు సాధించుకున్నారు. ఇలా ఈ రెండు పార్టీలూ వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేసినట్లే కనపడుతుంది.

**జనసేనలోనూ...**

ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అయినా వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉంటారని భావిస్తే, ఆయన కూడా తనకుటుంబానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న కామెంట్స్ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. నాదెండ్ల భాస్కర్ రావు వారసత్వాన్ని రాజకీయంగా ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ అందిపుచ్చుకున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పోస్టుకు నాగబాబు నామినేషన్ వేయడంతో కొణిదల కుటుంబంలో మూడో వ్యక్తి పదవి పొందేందుకు రెడీ అయినట్లే. పార్టీ కోసం కష్టపడ్డారన్న పేరు మీద నాగబాబును ఎంపిక చేయడంతో మరోసారి వారసత్వ రాజకీయాలు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. చిరంజీవి ఇప్పటికే కేంద్ర మంత్రిగా పనిచేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో నాగబాబు కూడా మంత్రి అయితే ఒకే కుటుంబం నుంచి కేబినెట్ లో ఇద్దరు ఉన్నట్లే అనుకోవాలి. వారసులకు తప్ప పోస్టుల ప్రాధాన్యత మరెవ్వరికీ లేదన్నది వాస్తవం.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**

**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**


**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**



మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..





**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది

# అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?





ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది. రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ – అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు.చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం.ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ – అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400–500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది. దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.



దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

# రాజా సాబ్ ఆడియన్స్ కు రేర్ ఎక్స్ పీరియన్స్..?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది.థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు. ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కన్ ఫ్యూజన్ కొనసాగుతూనే ఉంది. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని మేకర్స్ ఊరిస్తున్నారు తప్ప సినిమా నుంచి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయట్లేదు. ఈ విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింటెడ్ గా ఉన్నారు. రాజా సాబ్ సెప్టెంబర్ రిలీజ్ అని కొందరు అంటుంటే దసరా బరిలో దిగుతుందని కొందరు చెబుతున్నారు. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ఆడియన్స్ ని అలరిస్తుందో చూడాలి. రాజా సాబ్ తో పాటుగా ప్రభాస్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ని కూడా షూటింగ్ చేస్తున్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ అవుతుందని తెలుస్తుండగా ఫౌజీని నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.